# నో యువర్ కస్టమర్ పాలసీ

## ప్రియమైన కస్టమర్‌కి

'నో యువర్ కస్టమర్' (కెవైసి) చర్యలను రూపొందించవలసిందిగా, అమలుచేయవలసిందిగా మరియు వీటి గురించి కస్టమర్‌లను చైతన్యవంతులను చేయవలసిందిగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) బ్యాంకులకు సలహా ఇచ్చింది.

ఈ మార్గదర్శకాలను మీకు తెలియజేసేందుకు ఈ బ్రోచర్ రూపొందించబడింది.

మోసపూరిత లావాదేవీల కోసం బ్యాంకును/ఆర్థిక సంస్థను (ఎఫ్ఐ) ఉపయోగించుకోవడాన్ని నిరోధించేందుకు, 'నో యువర్ కస్టమర్'పై ఆర్థిక సంస్థ బాగా–డాక్యుమెంటు చేయబడిన పాలసీని కలిగివుండవలసిన అవసరం ఉంది. కస్టమర్ యొక్క గుర్తింపు మరియు నేపథ్యం గురించి సంతృప్తిచెందేందుకు పాటించవలసిన వివిధ ప్రక్రియలను ఈ పాలసీ రూపొందించింది. వీటిని కస్టమర్ గుర్తింపు ప్రక్రియలుగా (సిఐపి) ప్రస్తావించడం జరుగుతోంది.

## 'నో యువర్ కస్టమర్' ప్రక్రియ

కస్టమర్‌ని గుర్తించేందుకు మరియు నమ్మకమైన స్వతంత్ర పత్రాలను, డేటా లేదా సమాచారాన్ని ఉపయోగిస్తూ సరిచూసేందుకు ఈ ప్రక్రియ హక్కు కల్పిస్తుంది. ఈ కింది వాటి కోసం ఆర్థిక సంస్థలు కెవైసి ప్రక్రియను పాటించాలి

1. నామరహిత లేదా కల్పిత లేదా బినామీ పేరు(పేర్లు)తో అకౌంట్ తెరవకుండా చూసేందుకు
2. ఇప్పుడున్న చట్టాలు మరియు రెగ్యులేషన్‌లకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోబడ్డాయని కాంపిటెంట్ అథారిటీస్‌ని సంతృప్తిపరచేందుకు
3. లబ్ధిదారు యజమానిని(యజమానులను) గుర్తించడానికి మరియు లబ్ధిదారు యజామాని(యజమానులు) ఎవరనే విషయంలో సంతృప్తిచెందిన విధంగా అతన్ని/ఆమెను/వాళ్ళను గుర్తించడానికి ఆర్థిక సంస్థ సహేతుకమైన చర్యలు తీసుకుందని నిరూపించగలగడానికి.

## కస్టమర్‌ని గుర్తించే ప్రక్రియ

కస్టమర్‌ని గుర్తించడం మరియు నమ్మకమైన మరియు స్వతంత్ర పత్రాలు, డేటా లేదా సమాచారం ఉపయోగించి గుర్తింపును సరిచూసేందుకు ప్రక్రియ ఆర్థిక సంస్థకు హక్కు కల్పిస్తుంది. అప్పు ఇచ్చేటప్పుడు ప్రస్తుత చట్టాల ప్రకారం అవసరమైనట్లుగా కస్టమర్‌ని గుర్తించేందుకు మరియు సరిచూసేందుకు ఆర్థిక సంస్థలు డాక్యుమెంట్లు సేకరించాలి. కెవైసి ప్రక్రియలను తగిన విధంగా పాటించానని నిరూపించేందుకు, ఈ కింద ఇవ్వబడిన డాక్యుమెంట్లలో ఏదో ఒకదాన్ని ఉపయోగించడం ద్వారా గుర్తింపు రుజువును మరియు నివాస ధృవీకరణను ఆర్థిక సంస్థ సేకరించవలసిన అవసరం ఉంది.

| డాక్యుమెంటు | వివరాలు |
|---|---|
| గుర్తింపు రుజువు (ఏదైనా ఒకటి) | పాన్ కార్డు |
| | పాస్‌పోర్టు |
| | ఓటరు ఐడి కార్డు |
| | యుఐడి కార్డు |
| | డ్రైవింగ్ లైసెన్స్ |
| | యజమాని జారీచేసిన గుర్తింపు కార్డు |
| చిరునామా ధృవీకరణ (ఏదైనా ఒకటి) | పాస్‌పోర్టు |
| | కరెంటు బిల్లు |
| | టెలిఫోన్ బిల్లు |
| | రేషన్ కార్డు |
| | లీజు ఒప్పందం |